క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


రాఘవేందర్, ఎస్‌ఐ

సంస్థాన్ నారాయణపురం: మండల ఎస్‌ఐగా హెచ్. రాఘవేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహించిన యుగంధర్ బీబీనగర్‌కు బదిలీ అయ్యారు. ఎస్‌ఐ బాధ్యతలు స్వీకరించిన రాఘవేందర్‌ను పలువురు సన్మానించారు.

బొమ్మలరామారం ఎస్‌ఐగా శ్రీనివాస్ రెడ్డి


శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఐ

బొమ్మలరామారం : మండల ఎస్‌ఐగా జి. శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు ఎస్‌ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

భువనగిరి : పట్టణ శివారులోని మాసుకుంట, రాయగిరి, బాలంపల్లి గ్రామాల్లో ఆదివారం దుర్గమ్మ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్లు తదిరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ప్రియాంక గాంధీ సభను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవైస్‌చిస్తీ, నాయకులు గిరీష్, మనోజ్, మమేందర్, ఫయాజ్, రాజు, పవన్, సుమన్, బాలస్వామి, మల్లేష్, సాయి ఉన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం


మాట్లాడుతున్న జెడ్పీటీసీ అనురాధ

యాదగిరిగుట్ట రూరల్: ఆత్మరక్షణకు కరాటే దోహదం చేస్తుందని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. ఆదివారం మండలంలోని చొల్లేరు గ్రామంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన కరాటే శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఆపద సమయంలో కరాటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వేసవి సెలవుల్లో ఇలాంటి శిక్షణలు రోటరీ క్లబ్ వారు విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, ఎన్నిక అసిస్టెంట్ గవర్నర్ కొక్కలకొండ నిమ్మయ, కరపె నర్సింగ్‌రావు, శెట్టి బాలయ్య యాదవ్, మాస్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శౌర్య సాధన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : రాణీరుద్రమదేవి శౌర్య సాధన క్యాంపును బాలికలు సద్వినియోగం చేసుకోవాలని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తాడూరు శిరీష అన్నారు. శిక్షణ తరగతులకు సంబంధించి యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు అన్నెమోజు రామాచారి బాలికలకు పాదపూజ చేశారు. కరాటే, మోటివేషనల్‌స్పీచ్, యోగా సాధన, కుటుంబ వ్యవస్థపై అవగాహన వంటి అనేక అంశాలపై అవగాహన పొందాలని సూచించారు.

వైభవంగా సుదర్శన హోమం

తుర్కపల్లి: మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు గట్టు తేజస్వీ నిఖిల్ ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్థాపిత దేవతలకు పూజ, హవనం, హోమం నిర్వహించారు. హోమ పూజలో డీసీసీబీ డైరెక్టర్, టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, నర్సింహులు, పరమేశ్, ఉపసర్పంచ్ సీతరాజు,రాజయ్య, భాస్కర్‌నాయక్, బద్దూ నాయక్, రవినాయక్, రాసాల ఐలేశ్‌యాదవ్, బాలరాజ్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

జెర్సీలు అందజేత

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి జెర్సీ డ్రెస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్‌రెడ్డి, పాండు, ఎట్టయ్య, అంజేయులు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. వానరమూక!

- గుట్ట మండలంలో కోతుల బెడద
- ఇళ్లు, దుకాణాల్లోకి దూరి ఆహారపదార్థాలు, సరుకులు ఎత్తుకెళ్తున్న వైనం
- జనాలపై దాడి
- తరలించాలని వేడుకుంటున్న ప్రజలు


రాళ్లజనగాంలో వీధుల వెంట సంచరిస్తున్న కోతుల గుంపు


దాతర్‌పల్లిలో సంచరిస్తున్న కోతులు

యాదగిరిగుట్ట రూరల్ : వానరాలు వనాలను వదలి జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. గుంపులు, గుంపులుగా గ్రామాల్లో సంచరిస్తూ జనాన్ని హడలెత్తిస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల్లోకి చొరబడి ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. పంట పొలాలపైనా గుంపులుగా దాడి చేసి ధ్వంసం చేస్తూ రైతులకు నష్టం కలగజేస్తున్నాయి. రహదారుల వెంట వెళ్లే పాదచారులు, వాహనదారులు వానర మూకను చూసి హడలెత్తిపోతున్నారు.

ఇంటి తలుపులు తెరవాలంటే భయం

కోతుల బాధ తాళలేక ఇంటి తలుపులు తెరవాలంటనే మహిళలు భయపడుతున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఇళ్లలోకి ప్రవేశించి వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. ఆహారపదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. చిన్న పిల్లలు తింటున్న ఆహారపదార్థాలను వారి చేతిలో నుంచి లాక్కొని వెళ్తున్నాయి.

కొండముచ్చులను పెంచుతున్న పంచాయతీలు

యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామాలున్నాయి. దాదాపు అన్ని గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. వాటిని వెళ్లగొట్టేందుకు రామాజీపేట, వంగపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గాలు కొండముచ్చులను పెంచుతున్నాయి. ఉదయం సమయంలో వాటిని గ్రామాల్లో తిప్పుతున్నారు. కొండముచ్చులను చూసిన కోతులు వెంటనే అక్కడి భయంతో పారిపోతున్నాయి.

సరుకులు ఎత్తుకెళ్తున్నాయి



మేము కిరాణ జనరల్ స్టోర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాం. గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. పక్కకు వెళ్లామంటే కోతులు షాపులోకి ప్రవేశించి సరుకులు ఎత్తుకెళ్తున్నాయి. కోతుల వల్ల రోజూ రూ.100 వరకు నష్టం జరుగుతుంది. ఎన్నిసార్లు తరిమి కొట్టినా మళ్లీ వస్తున్నాయి. అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సమస్యను పరిష్కరించాలి.

–నల్లమాసు గోపమ్మ, దాతర్‌పల్లి

కొండముచ్చులను పెంచుతున్నాం



గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. వాటిని వెళ్లకొట్టేందుకు రూ.55 వేలు వెచ్చించి రెండు కొండముచ్చులను తీసుకొచ్చాం. అవి ఉండేందుకు మరో రూ.17వేలు ఖర్చు చేసి బోను చేయించాం. ఆహారానికి నెలకు రూ.3,500 ఖర్చు చేస్తున్నాం. లేజర్ లైట్లు కూడా పంచాయతీ సిబ్బందికి ఇచ్చాం. అయినా కోతులు వస్తూనే ఉన్నాయి.

–మొగిలిపాక తిరుమల, రామాజీపేట సర్పంచ్

ఉన్నతాధికారులకు తెలియజేశాం



గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రజాప్రతినిధులు మా దృష్టికి తీసుకవచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రజలు కోతులకు ఆహారం వేయొద్దు. ఆ విధంగా చేయడం వల్ల జనారణ్యంలోకి అలవాటు పడ్డాయి. చెట్లను ఎక్కువగా పెంచాలి. కోతులకు స్టెరిలైజేషన్ చేసే ప్రక్రియ కూడా చేపడుతున్నారు.

–కారం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ, యాదగిరిగుట్ట

చౌటుప్పల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


సీసీరోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 6, 19వ వార్డుల్లో పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పలు వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా చూస్తానన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ ప్రాంతాన్ని సమస్యలు లేకుండా చేయాలని నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ఊరచెరువు సుందరీకరణ, చెరువు అలుగు ప్రాంతం నుంచి వరద కాలువ నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, ఎండీ.బాబాషరీఫ్, గోపగోని లక్ష్మణ్, సుల్తాన్ రాజు, కొరగోని లింగస్వామి, బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ్మ, మాజీ మార్కెట్, రామాలయం చైర్మన్‌లు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు పాశం సంజయ్‌బాబు, గుండె బోయిన అయోధ్యయాదవ్, జీబీవీ.యాదవ్, డిల్లీ మాధవరెడ్డి, బొంగు జంగయ్య, దండ అరుణ్‌కుమార్, తాడూరి పరమేష్, మునుకుంట్ల సత్యనారాయణ, తొర్పునూరి నర్సింహ, ఎలమోని శ్రీకాంత్, శవగోని వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికోసమే బీజేపీ దీక్షలు

ఆలేరు రూరల్: రాజకీయ లబ్ధికోసమే బీజేపీ నాయకులు దీక్షలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆలేరు మున్సిపల్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అండర్ పాస్ నిర్మాణం కోసం బీజేపీ చేపట్టిన దీక్ష కేవలం రాజకీయ లబ్ధికోసమన్నారు. బీజేపీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపును ముట్టడించడం హాస్యాస్పదమన్నారు. అండర్‌పాస్‌లో ఇళ్లు కోల్పోయిన వారికి డబ్బులు జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, చింతకింది మురళి, సంతోష్, నర్సింహులు, శ్రవణ్, సంపత్, రమణారెడ్డి, వెంకటేష్, ఫయాజ్, జమాల్, టింకు, సంతోష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె


రామన్నపేట : సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు


తుర్కపల్లి : సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

రామన్నపేట : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి శిరీష, జిల్లా బాధ్యులు స్వరూప, రసూల్, రమేష్, అయ్యప్పరెడ్డి, పవన్‌కుమార్, వేణు, నరేష్, వెంకటేష్, రమాదేవి, లావణ్య, సుధ, మహేష్, పావని, విఠల్, ఉపేందర్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు దార మహేందర్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు దార మహేందర్, కార్యదర్శులు లాలయ్య, శ్రీనివాస్, వెంకటేశ్, సాయికుమార్, మధు, కొండయ్య, బాలరాజు, అల్తాఫ్, అంజనేయులు, సందీప్‌రెడ్డి, అరుణ్, చంద్రమౌళి పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. సమ్మెలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిన వెంకటేష్, మండల కమిటీ అధ్యక్షుడు అమరేందర్, జిల్లా కమిటీ సభ్యులు మమత, సుభాష్, పాండు, నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సిహెచ్ సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య


యాదగిరిగుట్ట : సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య


రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

యాదగిరిగుట్ట : యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో నిరుద్యోగులను సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ భరోసా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకే వస్తే యువత, నిరుద్యోగులు, ప్రజల బతుకులు మారుతాయన్నారు. ప్రజలంతా బీఆర్‌ఎస్‌ను అధికారంలో నుంచి దించి, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో ఎంపీపీలు చీర శ్రీశైలం, గంధమల్ల అశోక్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, యాదగిరిగుట్ట, గుండాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, యాదగిరిగౌడ్, నమిలే మహేందర్, బాలరాజుగౌడ్, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతిగౌడ్, నాయకులు గుండు నర్సింహ, బూడిద భాస్కర్, గుండ్లపల్లి ముత్యాలు, బొజ్జ సాంబేష్, బిట్టు హరీష్, బూడిద మధు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ఈ నెల 8న సరూర్‌నగర్ స్టేడియంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ సంఘర్షణ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. ఆదివారం రామన్నపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం సాధించుకున్న రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తాననే మాటను కేసీఆర్ ఎందుకు నిలబెట్టుకోలేదో బీఆర్‌ఎస్ నాయకులను నిలదీయాలని కోరారు. పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరయ్యేసభకు యువత పెద్దసంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు సాల్వేరు అశోక్,ఎండీ జమీరొద్దిన్, ఎండీ ఎజాజ్, గురుకు శివ, నోముల లింగస్వామి, గాదె నర్సింహ, మహేశ్వరం అశోక్, సంగిశెట్టి బాబు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో సోమవారం నిర్వహిస్తున్న ప్రియాంకగాంధీ యువ సంఘర్షణ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకురులతో మాట్లాడుతూ సభలో యూత్ డిక్లరేషన్ చేయనున్నారన్నారు. ముఖ్యంగా ప్రతిఏటా జాబ్‌క్యాలెండర్, నిరుద్యోగ భృతి, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఫింఛన్, ఉద్యోగాలు, మహిళా సాధికారిత తదితర అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయబోతున్నారని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రియాంకగాంధీ ముఖ్య అతిథిగా వస్తున్న సభకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు, మహిళలు, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


రామన్నపేట : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జల, పుష్ప, ధాన్యాధివాస, శయ్యాదివాస పూజలు నిర్వహించారు. రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలు, ధ్వజస్తంభాలను ప్రతిష్ఠించారు. ఆలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేల విరాళం అందజేశారు. ఆయనవెంట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట క్రిష్ణారెడ్డి, ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్, ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీష్ బీఆర్‌ఎస్‌పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు గుండు రమేష్, వెలిజాల నారసింహ, బాషబోయిన భిక్షం, కట్ట కిష్టయ్య, సైదులు, కిన్నెర మహేష్, కట్ట సురేష్, వేణు, నల్ల యాదయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

కేంద్రం నుంచి బీజేపీని గద్దె దింపాలి


సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్

భూదాన్‌పోచంపల్లి : కేంద్రం నుంచి బీజేపీని గద్దె దింపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. ఆదివారం మండలంలోని ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, రేవనపల్లి, నారాయణగిరి, పిలాయిపల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాల్లో ఇంటింటా సీపీఐ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పార్టీ జెండా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ వెంటనే రేషన్‌కార్డులు, 57 ఏళ్లు నిండిన వారికి ఆసరా ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సొంత ప్లాటు కలిగిన వారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని అన్నారు. అకాలవర్షంతో మొలకెత్తిన ధాన్యాన్ని తూకంలో కోత విధించకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోచంపల్లి, సీపీఐ మండల కార్యదర్శులు గోడక్ల నాగభూషణం, కాశపాక దయాకర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేశ్, సుర్కంటి సాయిరెడ్డి, మునునూరి రాములు, బీమగాని నర్సింహ, మిర్యాల కృష్ణమూర్తి, కృష్ణ, సంగెం గణేశ్, రంగయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

వలిగొండ : ఈ నెల 8న కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 10 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో రమేష్, సురేష్ రెడ్డి,హుస్సేన్,సాయి, లింగస్వామి,విజయ్, కవిత, నవనీత,లక్ష్మి, సరితా, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలి

వలిగొండ : ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలని క్రాంతి దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం శంకర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు డబ్బులు తీసుకోవడంతో ఆత్మ గౌరవం కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, మత్స్యగిరి, రవి, శ్రీకాంత్ ,నవీన్, మధు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

అడ్డగూడూరు : పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. మేడే వారోత్సవాల్లో భాగంగా ఆదివారం అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కందుల ఐళ్లమళ్లు, సీనియర్ నాయకుడు శామల మల్సూర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడారు. కార్మికు సమస్యల పరిష్కారం కోసం సీపీఎం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సీపీఎం మండ ల కార్యదర్శి బుర్ర అనిల్‌కుమార్, గుండాల మండల కార్యదర్శి మదేపురం రాజు, మాజీ కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు, నాయకులు సోమయ్య, మల్స్య, బాలమల్లు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నలందా విద్యాలయానికి చెందిన 1997–98, 2000–2001 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వనం వెంకటేశం, ఉపాధ్యాయులు సత్యం, టీఎస్ మూర్తి, ఏలే ఉమాశంకర్, వెంకటేశం , శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, అశోక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు


బొమ్మలరామారం : బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు


ఆత్మకూరు(ఎం): బోనాలు సమర్పిస్తున్న మహిళా భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని మైలారం గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా బొడ్రాయితో పాటు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్, నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మచ్చ తిరుపతి గౌడ్, బండ వెంకటేష్, సుర్వీ వెంకటేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, బుడుమ శ్రీశైలం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో వారం రోజులుగా జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం ముగిశాయి. బీజేపీ రాష్ట్ర నాయకుడు బూర నర్సయ్య గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఉన్నారు.

మల్లాపురంలో మేడే వారోత్సవాలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్, డివిజన్ నాయకులు బేజాడి కుమార్, నాయకులు బర్మబాబు, అంజయ్య, స్వామి, లక్ష్మి, బాలనర్సయ్య, రాజు, పెంటమ్మ, నర్సమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విశ్వబ్రాహ్మణ సెల్ జిల్లా కన్వీనర్‌గా బాలాచారి



వలిగొండ : బీజేపీ విశ్వబ్రాహ్మణ సెల్ జిల్లా కన్వీనర్ గా కొండపర్తి బాలాచారిని నియమిస్తూ ఆ పార్టీ తెలంగాణ విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసల బ్రహ్మ చారి ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ అభివృద్ధికి కృత నిశ్చయంతో పనిచేస్తా అన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం


అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

సంస్థాన్ నారాయణపురం: కస్తూరి ఫౌండేషన్ అందజేస్తున్న సేవలు అభినందనీయని సర్పంచ్ పొట్ట సత్యం అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, వీరమళ్ల కార్తీక్, అనురాధ, కొమరయ్య, జయమ్మ, వనం దాసు, మల్లమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన మీసాల పెద్ద బాలయ్య(75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. భీమనపల్లి సంక్షేమ సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనిరెడ్డి జగన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వడ్డేమోని వెంకటేష్, ఈరటి మల్లేష్, ప్రధానకార్యదర్శి కర్నాటి పాండు, కోశాధికారి కందాల జయపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యాట కైలాసం, సిల్వేరు శేఖర్, సహాయ కార్యదర్శులు బద్దం లక్ష్మారెడ్డి, గంగదేవి రాజు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన అబ్దుల్లాపురం మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ సుధాకర్‌గౌడ్ పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రమేష్‌యాదవ్, లక్ష్మీ, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ పాండు, ఉప సర్పంచ్ నరేష్, సతీష్‌గౌడ్, నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఈతకు వెళ్లి ప్రమాదశాత్తు మృతి చెందిన శివరాత్రి నరేశ్ కుటుంబానికి ఆదివారం సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి రూ.10 వే ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు రద్దు చేయాలి

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని గ్రామ అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం అఖిలపక్ష కమిటీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సైదులు,అంజయ్య, వెంకన్న, రాధా రమేష్, సభ్యులు కై లాష్, సతీష్, లింగస్వామి, గణేశ్, లక్ష్మణ్, రాంప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.